

2లో

## వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న చెవిరెడ్డి,, అన్నా రాంబాబు


RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844

జులై : 10 మంగళవారం సంపుటి : 28 సంచిక : 164


# మీ కోసం కు అర్జీల వెల్లువ

**- భూమి సమస్యలే ఎక్కువ**

**- పాల్గొన్న కలెక్టర్, సబ్ కలెక్టర్**





అగ్ని న్యూస్,మార్కాపురం: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన మీ కోసం కార్యక్రమం కు జనం నుంచి విపరీతమైన స్పందన వచ్చింది. దాదాపు 487 అర్జీలు వచ్చాయి అని అధికారులు తెలిపారు. సోమవారం పట్టణంలోని కంభం రోడ్ లో ఉన్న శ్రీనివాస కళ్యాణ మంటపం లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆధ్వర్యంలో మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కి అర్జీలు అందచేశారు. మొత్తం 487 అర్జీలలో ఎక్కువ భూమి సంబంధించిన సమస్యలే ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అన్సారియా మాట్లాడుతూ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా తో పాటు పలువురు తహసీల్దార్ లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అగ్ని న్యూస్,మార్కాపురం: స్థానిక శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద గల కళ్యాణ మండపంలో సోమవారం చేపట్టిన మీ కోసం ప్రజా కార్యక్రమానికి ప్రజలు పోటెత్తారు.కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొనగా, కలెక్టర్ కు సమస్యల చెప్పుకునేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు.భూ సమస్యలపై ఫిర్యాదులు చేసేందుకు రైతులు అధికంగా మీ కోసం కార్యక్రమానికి తరలివచ్చారు.

## కూటమి నాయకుల చిత్ర పటాలకు పాలాభిషేకం

**- ఉచిత ఇసుక పాలసీ అమలు పట్ల హర్షాతిరేకాలు**



అగ్ని న్యూస్,మార్కాపురం: రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానాన్ని హర్షిస్తు భవన నిర్మాణ కార్మికులు కూటమి నాయకుల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. సోమవారం మార్కాపురం గడియార స్థంభం వద్ద తెదేపా నేతలు కందుల రామిరెడ్డి, వక్కలగడ్డ మల్లిఖార్జున్,షేక్ మౌలాలి ల ఆధ్వర్యంలో కూటమి అభ్యర్థుల చిత్రపటాలకు భవననిర్మాణ కార్మికులు పాలతో అభిషేకించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇసుక పాలసీని ఇష్టారీతిన మార్చడం తో భవన నిర్మాణ రంగం కుదేలైంది అని అన్నారు. ఎన్నికల ప్రచారం లో కూటమి నాయకులు ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తామని హామీ ఇచ్చారు అని అన్నారు. ఆ హామీని ఇప్పుడు నెరవేర్చారని హర్షం వ్యక్తం చేశారు.

## జనం గుండెల్లో కొలువై ఉన్న

# మహానేత వైయస్సార్

**- జయంతి వేడుకల్లో పాల్గొన్న ఇన్చార్జి కుందూరు**



అగ్ని న్యూస్,మార్కాపురం: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి, జననేత డా.వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలను గిద్దలూరు వైసీపీ ఇంచార్జి, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా బేస్తవారిపేట , కంభం, గిద్దలూరు పట్టణాలలోని దివంగత మహానేత వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా జయంతి వేడుకల్లో నాగార్జున రెడ్డి మాట్లాడుతూ జనం గుండెల్లో కొలువై ఉన్న మహానేత రాజశేఖరరెడ్డి అన్నారు...రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని బలంగా నమ్మిన రైతుజన బాంధవుడు,లక్ష కోట్లు ఖర్చయినా కోటి ఎకరాలకు సాగు నీరు అందించాలన్న లక్ష్యం కోసం పనిచేసిన అపర భగీరథుడుగా పేరు పొందారన్నారు... 2లో

## వైఎస్ఆర్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



అగ్ని న్యూస్,పెద్దారవీడు: మండలం లోని దేవరాజు గట్టు సెంటర్ వద్ద మాజీ ముఖ్యమంత్రి, దివంగతినేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పూలమాల వేసి నివాళిఅర్పించారు.దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి జన హృదయ నేతగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని చంద్రశేఖర్ అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూటమి నాయకుల దాడుల లో గాయాల, దెబ్బలు తగిన కార్యకర్తల కు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆర్థిక సహాయం కింద 2లో

## వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న చెవిరెడ్డి,, అన్నా రాంబాబు

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్, మార్కాపురం: మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి 75వ జయంతి వేడుకలు మార్కాపురం పట్టణం లో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మానసిక వికలాంగుల కేంద్రంలో పార్లమెంటు ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు లు స్వీట్లు పంపిణీ చేశారు. ముందుగా వైయస్సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన అంటే గుర్తుకు వచ్చేది స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. బడుగు బల హీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వైయస్సార్ అని మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, నాయకులు షంషీర్ ఆలీబేగ్,గుంటక సుబ్బారెడ్డి, గొలమారు శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్, పోరుమామిళ్ళ విజయలక్ష్మి, కంది ప్రమీల రెడ్డి, దుర్గా సాగర్, పలువురు కౌన్సిలర్ లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

### జనం గుండెల్లో కొలువై ఉన్న

## మహానేత వైయస్సార్

మొదటి పేజీ తరువాయి

నిరుపేదలకు కూడా ఆరోగ్య భద్రతను కల్పించి ఆరోగ్యశ్రీ ప్రదాతగా నిలిచారన్నారు పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఆయన బాటలోనో వారి కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నడుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

మొదటి పేజీ తరువాయి


ఎమ్మెల్యే చంద్రశేఖర్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, జడ్పిటిసి చలమారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర,
మార్కాపురం

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## అందరి చొరవతో కొమరోలు మండల అభివృద్ధి నా లక్ష్యం

### - శాసనసభ్యులు ముత్తుముల





అగ్ని న్యూస్, కొమరోలు: అందరి చొరవతో కొమరోలు మండల అభివృద్ధి నా లక్ష్యం అని,ప్రతి సమస్యను పరిష్కరిస్తానని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు.కొమరోలు మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ త్వరలో అన్ని శాఖల అధికారులతో రివ్యూ చేసి అభివృద్ధికి ప్రణాళిక తయారు చేసి అవసరమైన నిధుల కోసం పై స్థాయి అధికారులతో మాట్లాడతానని, గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో మండలంలో సిమెంట్ రోడ్లు,మినీ స్టేడియం,కాపు భవనాలు, బీసీ భవనాలు మంజూరు చేయించానని,గత నాలుగు రోజులుగా, స్వచ్ఛభారత్ కార్మికులు జీతాలు లేక విధులకు హాజరు కాకుండా సమ్మె చేస్తున్న కార్మికుల కోసం ఉన్నతాధికారులతో మాట్లాడి వారి జీతాలు వచ్చే విధంగా చేశానని ఈ సందర్భంగా గుర్తు చేశారునేడు జరిగిన సర్వసభ్య సమావేశంలో పలు శాఖల నివేదికలు సంతృప్తికరంగా లేవని అధికారులకి చురకలు వేశారు మరలా జరిగే సర్వసభ్య సమావేశానికి నేనే వస్తానని ఈలోపు ప్రతి శాఖలోని అధికారులు పనితీరులు మార్చుకొని మండల ప్రజలకు అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా తెలియచేశారు. మండల పరిషత్ అధ్యక్షురాలు కామూరు అమూల్య మాట్లాడుతూ మండలంలో నాలుగు హాస్టల్స్ కి సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో కాలం వెళ్లదీస్తున్నామని, డిగ్రీ కాలేజ్ లేకబాల బాలికలు సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవలసి వస్తుందని ఈ రెండు సమస్యలను పరిష్కారం చేయాలని అశోక్ రెడ్డికి గుర్తు చేశారు.అనంతరం ఎంపీపీ దంపతులు, మండల స్థాయి అధికారులు, సర్పంచులు,ఎంపీటీసీలు, అశోక్ రెడ్డిని సన్మానించారు.

## వైయస్సార్ కు నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్,మార్కాపురం: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 75 వ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు ఘనంగా నివాళులు అర్పించారు. గడియారం స్తంభం సెంటర్లో ఉన్న వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుంది అని అన్నారు. పేద ప్రజల కడుపు నింపిన మహనీయుడు అని కీర్తించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్,వైయస్ఆర్ సీపీ నాయకులు గుంటక సుబ్బారెడ్డి , షంషీర్ ఆలీబేగ్,గొలమారు శ్రీనివాసరెడ్డి,గుంటక వెంకటరెడ్డి, కౌన్సిలర్ లు కొత్త కృష్ణ, ఉత్తమ్ కుమార్,పోరుమామిళ్ళ విజయలక్ష్మి,రోజ్ లిడియా, దుర్గా సాగర్ ,తదితరులు పాల్గొన్నారు.

## కంభం లో భారీగా రేషన్ బియ్యం పట్టివేత






అగ్ని న్యూస్, కంభం: కంభం పట్టణంలోని రావిపాడు రోడ్ లో గల మస్తాన్వలి స్వామి దర్గా సమీపంలో మూడు అంతస్తుల భవనంలో రేషన్ బియ్యం నిల్వ ఉంచారు. పక్కా సమాచారం తో కంభం డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి అనిల్, ఇద్దరు కలిసి ఆ బిల్డింగ్ లో ఉన్న 200 వందల బస్తాల రేషన్ బియ్యంని సీజ్ చేసి కేసు నమోదు చేశారు..

## ఉచిత ఇసుక పాలసీ ఒక అద్భుతం

### - నియోజకవర్గ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు




అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: టీడీపీ కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక పథకం అమలు చేస్తున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ధన్యవాదములు తెలుపుతూ యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, టి ఎన్ టి యు సి నాయకులు, కార్మికులు కలిసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఇచ్చిన మాట ప్రకారం పేదలకు ఉచిత ఇసుక అందిస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు నెరవేర్చిన చరిత్ర చంద్రబాబుకే సాధ్యమని ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఇసుకను లక్షలు, కోట్ల రూపాయలలో అమ్ముకుని జగన్ జేబులో వేసుకున్నాడని తెలిపారు.టీడీపీ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం హామీని నిలబెట్టుకున్నామని, మరెన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందుబాటులో తీసుకువస్తామని తెలిపారు. ఉచిత ఇసుక పేదలకు వరం అని, భవనం నిర్మాణ కార్మికులకు ఉపాధి అందించినట్లయిందని పేర్కొన్నారు .ఈ కార్యక్రమానికి యర్రగొండపాలెం మండలంలోని కార్మికులు, టి ఎన్ టీ యు సి నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బేస్తవారిపేట రైతు భరోసా కార్యాలయంలో చోరీ

అగ్ని న్యూస్, బేస్తవారిపేట: పట్టణంలో స్థానిక రైతు భరోసా కార్యాలయంలో అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు కార్యాలయం వెనుక వైపు తలుపులను పగలగొట్టి లోపలికి ప్రవేశించి ఒక ఎల్ఈడి టీవీ. ఐదు సీలింగ్ ఫ్యాన్, గ్యాస్ సిలిండర్ పోయ్యిని దొంగలించటం జరిగింది. ఉదయం కార్యాలయం సిబ్బంది తలుపులు తెరవగా వెనక వైపు డోరు తెరిచి ఉండటంతో విషయాన్ని గుర్తించి వెంటనే బేస్తవారిపేట ఎస్సై నరసింహారావుకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.దొంగలించిన వారు బేస్తవారి పేట మండల పరిధిలో గ్రామాలలో ఇద్దరు వ్యక్తులు హిందీలో మాట్లాడుతూ పివిపురం ఎస్సీ పాలెం కు వెళ్లి టీవీ ని అమ్ముతున్నట్లుగా సమాచారం రావడంతో ఎస్ఐ నరసింహారావు తమ సిబ్బందితో గ్రామాలకు వెళ్లి గాలింపు చర్యలు చేపట్టారు. మార్కాపురం నుండి క్లూస్ టీం రంగప్రవేశం చేయటం జరిగింది. బేస్తవారిపేట మండల అగ్రికల్చర్ ఆఫీసర్ జె మెర్సీ రాణి మాట్లాడుతూ కార్యాలయంలో దొంగిలించిన వారు నార్త్ ప్రాంతానికి చెందిన వారుగా ఉండొచ్చని ప్రతినిధుల తో తెలిపారు.

## దివంగత నేతకు ఘన నివాళులు



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల కేంద్రం తర్లుపాడు బస్టాండ్ సెంటర్ లో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, సర్పంచ్ పల్లెపోగు వరాలు,పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వైసిపీ సీనియర్ నాయకులు సూరెడ్డి సుబ్బారెడ్డి,మీర్జపేట ఎంపీటీసీ దేవిరెడ్డి పార్వతి రమేష్ రెడ్డి,సొసైటి అధ్యక్షులు ఎక్కంటి రామిరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు కుందురు సత్యనారాయణ రెడ్డి,మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, గ్రామ కమిటి అధ్యక్షులు కొలగట్ల రామకృష్ణ రెడ్డి, బొప్పరాజు నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైభవంగా మల్లన్నకు వెండి రథోత్సవం

అగ్ని న్యూస్, శ్రీశైలం : శ్రీశైల మహాక్షేత్రంలో సోమవారం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు వైభవంగా వెండి రథోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను శోభాయమానంగా అలంకరించి అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. అంతకుముందు స్వామి అమ్మవార్లకు నేత్ర శోభితంగా సహస్ర దీపాలంకరణ సేవ జరిగింది. వెండి రథోత్సవాన్ని తిలకించి భక్తులు ఆనంద పరవశులయ్యారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## అదుపుతప్పి వాగులోకి ట్రాక్టర్



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని అంబవరం రోడ్డులో గల నక్కల వాగు సమీపంలో ట్రాక్టర్ టైర్ పంచరై వాగులో అదుపుతప్పి పడింది. అదృష్టవశాత్తు డ్రైవర్ కు ఎటువంటి గాయాలు కాలేదు.

## టీడీపీ వారి దాడిలో గాయపడ్డ వైసీపీ కార్యకర్తకి ఆర్థిక సహాయం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: నియోజకవర్గంలోని పుల్లలచెరువు మండలం శతకోడు గ్రామంలో వైయస్సార్సీపీ కార్యకర్త కిలారి కృష్ణపై పోలింగ్ రోజున టీడీపీ వర్గీయులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు.మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి తరుపున 50 వేల రూపాయలను దాడికి గురైన వారి కుటుంబాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఆర్థిక సహాయం చేసి వారికి అండగా ఉంటామని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ రాష్ట్ర నాయకులు ఉడుముల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్యశాలను తనిఖీ చేసిన కలెక్టర్



అగ్ని న్యూస్,మార్కాపురం: స్థానిక కంభం రోడ్డులోని జిల్లా సర్వజన హాస్పటల్ ను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేసిన కలెక్టర్ అన్సారియా, రోగులతో మాట్లాడారు. కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, అధికారులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

**ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :**

## మట్టి వినాయకుడినే పూజించండి

**- డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్**



అగ్ని న్యూస్,అమరావతి:వినాయక చవితిని పర్యావరణ హితంగా చేసుకోవాలని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రజలకు పిలుపునిచ్చారు.వినాయకచవితి రోజున మట్టి వినాయకుడినే పూజించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పిఠాపురంలో మట్టి వినాయకుడి విగ్రహాల తోనే పూజలు జరిపేలా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రసాదాల పంపిణీకి ప్లాస్టిక్ కవర్లను కాకుండా తాటాకు బుట్టలు, ఆకుల దిన్నెలు వాడాలని సూచించారు.

## నేను బడికి పోతా లో.. సామూహిక అక్షరాభ్యాసాలు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా సోమవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం మండలంలో అన్ని పాఠశాలల్లో పండుగ వాతావరణం లో జరిగినట్లు యం ఈ ఓ ఆంజనేయులు తెలిపారు.యం పి యు పి వై కొత్తపల్లి పాఠశాలలో ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించారు.5 సం .నిండిన ప్రతీ ఒక్కరినీ పాఠశాలలకు పంపించాలని , లింగ వివక్ష చూపకుండా అందరినీ మన ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని , ప్రభుత్వ పాఠశాలల్లో వుండే వివిధ రకాల పథకాలు తల్లికి వందనం, విద్యార్థి కిట్లు, పోషక విలువలు గల రుచికరమైన మధ్యాహ్నం భోజనం వాటి ప్రయోజనాలు తెలియచేశారు.పిల్లలను బడి మాను కోకుండా చూడాలనీ ,ఏ కారణం చేతనైన విద్యార్థులు ఇబ్బంది పడితే పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులతో చర్చించాలని కోరారు.పిల్లలకు ఇవ్వబడిన యూనిఫామ్, బూట్లు , బెల్టు తప్పక ధరించి పరిశుభ్రంగా పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు.మొక్కయి వంగనిది మానై వంగునా అన్నవిధంగా చిన్న తనం నుంచే కేవలం పాఠశాలలో ఉపాధ్యాయులే కాకుండా ఇంటి వద్ద మీ పర్యవేక్షణకు చాలా ప్రాధాన్యత వుంటుందని , అందరూ తప్పక గుర్తించాలన్నారు. యం ఈ ఓ 2 మల్లూ నాయక్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి తప్పక చదువు. కోవాలని , చదువు పట్ల బాధ్యత వుంటేనే సమాజం లో బాధ్యత గా మెలుగుతారన్నారు.బడిబయట పిల్లలు ఎవరూ వుండ కూడదనీ అందరినీ తిరిగి పాఠశాలలలో చేర్చాలని తెలిపారు. హెచ్ యం లాలా జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులను చేర్చడంలో , క్రమశిక్షణతో పంపించటంలో తల్లిదండ్రులతో పాటు , తల్లి దండ్రుల కమిటీ క్రియాశీలకమన్నారు.ప్రతీ సమావేశానికీ హాజరై సమస్యలపై చర్చించాల్సి వుంటుందని, విద్యార్థుల విద్యా సాంస్కృతిక కార్యక్రమాలు , చిన్నారుల వేషధారణ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో యం ఈ ఓ లతో పాటు హెచ్ యం ఉపాధ్యాయులు, నాగేశ్వర నాయక్, బాబుల్ నాయక్ జి వి నారాయణ , శ్రీనివాస్ ప్రభాకర్,తల్లితండ్రులు పాల్గొన్నారు.మండలంలో అన్ని పాఠశాలల్లో పండుగ వాతావరణం లో , వేషధారణలతో చిన్నారుల కార్యక్రమాలు ఆకట్టుకున్నాయని , నూతనంగా చేరబోయే చిన్నారులకు ఘన స్వాగతం పలికారు.



# ఉచిత ఇసుక పాలసీ ద్వారా నెరవేరనున్న పేదల సొంతింటి కల

**టీడీపీ జిల్లా అధ్యక్షుడు డా.నూకసాని బాలాజీ**

అగ్ని న్యూస్,ఒంగోలు : ఆంధ్రప్రదేశ్ సి యం నారా చంద్రబాబు నాయుడు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా తీసుకొచ్చిన ఉచిత ఇసుక పాలసీ ద్వారా  పేదల సొంతింటి కల నెరవేరుతోందని, మన రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తుందని, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డా.నూకసాని బాలాజీ  పత్రికా ప్రకటన ద్వారా పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ తీసుకురావడం అభినందనీయమని ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానం వల్ల సామాన్యుల భారీ ఊరట లభించిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి నెల రోజుల లోపే అమలలోకి తెచ్చారని తెలియజేశారు.ఉచిత ఇసుక పాలసీ అమలు చేస్తూ జీవో నెంబర్ 43 విడుదల చేయడం... రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి బాటలు వేస్తుందని పేర్కొన్నారు. నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నదే తెలుగుదేశం ప్రభుత్వ విధానమని, పారదర్శకత, ముందుచూపుతో ఇసుక పాలసీని రూపొందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఇసుక మాఫియాతో మాజీ సీఎం జగన్ రెడ్డి కోట్లు కొల్లగొట్టాడని, గత వైసీపీ ప్రభుత్వం ఇసుక మాఫియాను నడిపి.. ఒక్క ఇసుక కుంభకోణం ద్వారానే రూ. 50 వేల కోట్లకు పైగా కొల్లగొట్టారు. వైసీపీ నేతలే స్వయంగా ఇసుకాసురుల అవతారం ఎత్తి రాష్ట్రంలో ఇసుకను దోచుకున్నారని పేర్కొన్నారు. గతంలో పేదలు ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు ఖర్చు అయితే, అందులో ఇసుక కొనడానికే రూ. 3 లక్షలు ఖర్చు పెట్టాల్సిన దుర్భర పరిస్థితి ఉండేది.  కేవలం గృహ నిర్మాణ శాఖకు ఇసుక సరఫరాల పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను జగన్ అండ్ కో మింగేశారని అన్నారు.జగన్ రెడ్డి బినామీ సంస్థ అయిన జేపి వెంచర్స్ చెల్లించాల్సిన మొత్తం నుంచి రూ. 800 కోట్లు మినహాయించి ప్రజాధనాన్నివారికి  ధారధత్తం చేశారని, వైసీపీ నేతలు మింగేసిన ఇసుకతో దాదాపు పది లక్షలకు పైగా ఇళ్లు కట్టొచ్చంటే వారి అవినీతి ఏ స్థాయిలో జరిగిందనేది ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పాటించిన ఇసుక పాలసీ అమలులో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, అక్రమ ఇసుక తవ్వకాలను నిరోధిస్తూ జిల్లాల స్థాయిలో శాండ్ కమిటీలు ఏర్పాటు చేసి కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు, మైనింగ్ అధికారులు పర్యవేక్షిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రజల ప్రగతే ధ్యేయంగా ఈ పాలసీ రూపొందించారని తెలిపారు. రాష్ట్రంలో సుప్రీంకోర్టు, హైకోర్టు  ఎన్జీటీ నిబంధనలకు అనుగుణంగా, పర్యావరణ పరిరక్షణ దెబ్బతినకుండా ఉచిత ఇసుక ప్రజలకు  అందిస్తామని తెలిపారు.

# ఇడుపులపాయ లో వైయస్సార్ కు నివాళి అర్పించిన మాజీ సీఎం జగన్



అగ్ని న్యూస్,కడప: జిల్లా లోని ఇడుపులపాయ లో స్వర్గీయ వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు.దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కి వైయస్సార్ ఘాటు వద్ద మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, వైయస్ విజయమ్మ, వైయస్ భారతి రెడ్డి, కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి లు నివాళులు అర్పించారు.జగన్మోహన్ రెడ్డి తో పాటు నివాళులర్పించిన వారిలో మాజీ మంత్రులు ఉషశ్రీ, మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి, రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, రఘురాం రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే చంద్రశేఖర్, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా, రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ రామ చంద్రారెడ్డి, గోవింద్ రెడ్డి,  రమేష్ యాదవ్, అరకు ఎంపీ తనుజా రాణి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, మాజీ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ సతీష్ రెడ్డి తో పాటు తదితర ముఖ్య నేతలు ఉన్నారు.



## స్కూల్ కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి







అగ్ని న్యూస్,కొమరోలు: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం స్కూల్ కిట్లను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కి స్థానిక ప్రజా ప్రతినిధులు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్కూల్ కిట్లను పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను ఉపయోగించుకుంటూ విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పేదరికంలో ఉన్న విద్యార్థులు బాగా చదువుకోని వారు అభివృద్ధి చెందడంతో పాటు వారి కుటుంబాలు కూడా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నారన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లితండ్రులకు ఉపాధ్యాయులకు తమపై ఉంచిన వమ్ము చేయకుండా పేరు నిలబెట్టాలని ఎమ్మెల్యే విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ వైఎస్ఆర్ జయంతి వేడుకలు



అగ్ని న్యూస్,కోనకనమిట్ల: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి సందర్భంగా చిన్నారికట్ల గ్రామంలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్, బారీగా బోజనాలు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యకమలో ఎంపీపీ మురళి కృష్ణ , మాజీ సర్పంచ్ ఉడుముల గురవారెడ్డి, జడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు , మండల కన్వీనర్ మొర శంకర్ రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి, ఉడుముల వెంకటరెడ్డి,ఇల్లూరి బాలకృష్ణ రెడ్డి,ఉడుముల జగన్మోహన్ రెడ్డి, ఎంపీటీసీ , సర్పంచ్ గోసుల అనురాధ , పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్థంభం



అగ్ని న్యూస్, కొనకనమిట్ల: మండలంలోని పెదారికట్ల గ్రామంలో విద్యుత్ స్తంభము ప్రమాదకర పరిస్థితికి చేరుకుందిఈ స్తంభం సుమారు 50 సంవత్సరాల క్రితం వేసిందని అక్కడి ప్రజలు తెలియజేశారు. అలాగే ఇది ఇనుప స్తంభం కాబట్టి వర్షం పడ్డప్పుడల్లా దీని నుండి కరెంటు వస్తుందని దానివల్ల ఎప్పుడు ఏమవుతుందో అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని గురించి ఇదివరకే సూపర్డెంట్ కు తెలియజేశారని కానీ ఏమీ ఫలితం లేకుండా పోయిందని,కావున రానున్నది వర్షాకాలం కాబట్టి ముందు జాగ్రత్త చర్యగా ఈ ఇనుప స్తంభం తీసి కొత్త స్తంభం వేసి ప్రజలకు ఎలాంటి ప్రమాదం లేకుండా చేయాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.




## జనసేనాని కాశీనాథ్ ను కలిసిన జనసేన టీచర్స్ యూనియన్

అగ్ని న్యూస్,మార్కాపురం: జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు సోమవారం జనసేన టీచర్స్ యూనియన్ నాయకులు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు,కాశీనాథ్ ను ఘనంగా సత్కరించారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం,జనసేన ఈ విజయం లో కీలకం కావడంతో,కాశీనాథ్ కు మంచి భవిష్యత్తు ఉండాలని వారు ఆకాంక్షించారు.

# వైద్యశాలలో పసికందు మృతి

## - వైద్యుల నిర్లక్ష్యమే కారణమని బందువుల ఆరోపణ



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని కందుల ఓబుల్ రెడ్డి హాస్పిటల్లో దారుణం చోటుచేసుకుంది. వైద్యుల నిర్లక్ష్యం తో పసికందు మృతి చెందింది. తర్లుపాడు మండలం గానుగ పెంట గ్రామానికి చెందిన అమ్మలబ్రోలు రమణ అనే గర్భిణీ స్త్రీ ఉదయం 11 గంటలకు హాస్పిటల్లో జాయిన్ అయింది. అన్ని రిపోర్ట్ లు వచ్చిన తర్వాత కూడా వైద్యులు ఆపరేషన్ చేయడం ఆలస్యం చేశారని బంధువులు ఆరోపించారు





# ఎవరైనా కర్మ సిద్ధాంతం ఆచరించాల్సిందే..!



అగ్ని న్యూస్, మార్కాపురం: గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా నెహ్రూ బజార్ లోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం నందు నాలుగవ రోజు సోమవారం సప్తాహ ప్రవచనాలలో భాగంగా కర్లకుంట కృష్ణ ( లెక్చరర్ నెల్లూరు ) కర్మ సిద్ధాంతం గురించి వివరించారు. మానవులు వారు వారు చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం గా కర్మలు అనుభవించాలని ,అయితే బాబా భక్తుల యెక్క భక్తి శ్రద్ధలు భట్టి వారి కర్మల ను వారే తీసుకొనేవారని, కర్మల యొక్క తీవ్రత ను తగ్గించే వారని, ఏటువంటి భాద లకు లోనుకాకుండా భదలనుంది విముక్తి కలిగించేవారు అని అన్నారు.మందిర ప్రెసిడెంట్ పేరం సత్యనారాయణ, కోశాధికారి నాగరాజు, కమిటీ సభ్యులు వేంకటేశ్వర రెడ్డి, సాయిబాబా, మధు, రమణారెడ్డి, గోపి శెట్టి కొండయ్య,కరీం,కృష్ణ మోహన్, మహిళా కమిటీ సభ్యులు భక్తులు యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



అగ్ని న్యూస్, కొమరోలు : పట్టణంలోని వైయస్సార్సీపి కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మండల జడ్పిటిసి సారెవెంకట నాయుడు,వైసిపీ నాయకుడు వెంగయ్య చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు స్థానిక ఎంపిటిసిలు, మండల నాయకులు వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)